క్లుప్తంగా

మాజీ ఎంపీ పరామర్శ..



పరామర్శిస్తున్న మోహన్‌రావు, నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ నాయకుడు, ప్రముఖ న్యాయవాది సుగ్గల వెంకటగుప్తా తండ్రి సుగ్గల కృష్ణమూర్తి ఇటీవల మృతిచెందగా సోమవారం ఆయన కుటుంబాన్ని మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు పరామర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, తానా అధ్యక్షుడు కోమటి జయరాం, న్యాయవాది కాటంనేని రమేష్, ఓబీసీమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ యాదవ్, నాయకులు డీకొండశ్యామ్, జీ.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అన్నదానానికి విరాళం



విరాళం అందజేస్తున్న దంపతులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని కై కొండాయిగూడెం క్రాస్ సమీపాన ఉన్న శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం కోసం ప్రశాంతినగర్‌కు చెందిన గుగులోత్ రమేష్ – అనసూర్య దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. కాగా ఆలయంలో ప్రతీ సోమవారం దాతల చేయూతతో అన్నదానం కొనసాగిస్తున్నట్లు బాధ్యులు తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



ఫోన్ అప్పగిస్తున్న ఏఎస్సై కోదేత్రాచు

నేలకొండపల్లి: పోగొట్టుకున్న ఫోన్‌ను స్థానిక పోలీసులు సోమవారం బాధితుడికి అందజేశారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన అలకుంట బుజ్జిబాబు ఫోన్‌ను వారం రోజుల క్రితం పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్‌తో ఫోన్‌ను ట్రేస్ చేసి గుర్తించారు. ఆ ఫోన్‌ను ఏఎస్సై కోడే త్రాచు బాధితుడికి అందించారు. కానిస్టేబుల్ రాజేష్, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

శత చండీయాగం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని సుందర్ టాకీస్ రోడ్‌లో ఉన్న నూతన అపార్ట్‌మెంట్‌లో శత చండీయాగాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన రుత్వికులు పర్యవేక్షణలో భవ్యశ్రీ వృద్ధాశ్రమం నిర్వహకుల ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారానికి ఈ యాగం మూడో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పండితులు రెంటాల సతీష్‌కుమార్ శర్మ, కటకం గిరిధర్, చిన్ని, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసుల రూటువేరు..!

విద్యుత్ డివిజన్లు ఒకవైపు.. కార్యాలయాలు మరోవైపు

- రూరల్ ప్రాంతం ఆఫీసులు నగరంలో..
- నగరంలోనూ ఇదే పరిస్థితి
- వినియోగదారులకు తప్పని తిప్పలు



నగరంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డులో ఉన్న రూరల్ విద్యుత్ డివిజన్ కార్యాలయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విద్యుత్ సర్కిల్ పరిధిలో పలు కార్యాలయాలు ప్రజలకు, వినియోగదారులకు అసౌకర్యంగా ఉన్నాయి. ప్రాంతం ఒక చోట, కార్యాలయాలు మరోచోట ఉండటంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ రకాల విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు, శాఖతో పనులు ఉన్న సమయంలో వినియోగదారులు శాఖలు ఎక్కడున్నాయో వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. అధిక బిల్లులు, మీటర్లు పనిచేయని సమయంలో, నూతన మీటర్లు, కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం, విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైనప్పుడు వినియోగదారులు, రైతులు విద్యుత్ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితులకు అనుగుణంగా కార్యాలయాలు అందుబాటులో ఉండటం సర్వసాధారణం. కానీ విద్యుత్ శాఖలో అందుకు భిన్నంగా నిర్వహిస్తున్న పరిస్థితి ఖమ్మం సర్కిల్ పరిధిలో ఉంది.

రూరల్ డివిజన్‌కు భిన్నంగా..

ఖమ్మం రూరల్ డివిజన్ ప్రాంతానికి భిన్నంగా విద్యుత్ కార్యాలయాలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలతో పాటు ముదిగొండ మండలంలోని కొంత ప్రాంతంతో కలిపి ఖమ్మం రూరల్ విద్యుత్ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. ఈ డివిజన్ పరిధిలో ఏదులాపురం, ముదిగొండ, కూసుమంచి సబ్ డివిజన్లు ఉండగా, ఈ సబ్ డివిజన్లలో 11 సెక్షన్లు ఉన్నాయి. ఈ ప్రాంతం అంతా ఓ వైపు ఉండగా, ఈ ప్రాంతానికి చెందిన డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయం, ఏదులాపురం సబ్ డివిజన్ వంటి కార్యాలయాలు ఖమ్మం నగరంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. ఈ డివిజన్ పరిధిలో గృహ, వ్యవసాయ, పరిశ్రమల కేటగిరీలకు చెందిన సుమారు 1.40 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. గ్రానైట్ పరిశ్రమలు కూడా పెద్ద సంఖ్యలో ఈ ప్రాంతంలోనే ఉన్నాయి. రూరల్ డివిజన్‌లో విద్యుత్ సమస్యలు తలెత్తని, పనుల కోసం బిల్లుల చెల్లింపులు, సమస్యలు తలెత్తినప్పుడు వినియోగదారులు నగరంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డులో ఉన్న కార్యాలయాలకు వెళ్లాల్సిందే.

సమస్యను పట్టించుకోని సంస్థ...

విద్యుత్ కార్యాలయాల ఏర్పాటు వినియోగదారులకు అసౌకర్యంగా ఉన్న విషయం సంస్థ అధికారులకు తెలసినప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నగరంలో కార్యాలయాలు ఉండటం అధికారులకు, ఉద్యోగులకు మాత్రం ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి. ప్రజల వద్దకు పాలన అని చెప్పే పాలకులు, అధికారులు విద్యుత్ కార్యాలయాల విషయానికి వచ్చే సరికి అందుకు భిన్నంగా అధికారులు, కార్యాలయాలు ఉండే ప్రాంతాలకు వినియోగదారులు, ప్రజలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా విద్యుత్ కార్యాలయాలను తమ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఇక్కడా అంతే..



త్రీటౌన్‌లో ఉన్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయం

నగరంలోని వన్‌టౌన్, టూటౌన్ ప్రాంతాలతో పాటు, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, కొణిజర్ల మండలాలకు చెందిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను నగరంలోని త్రీటౌన్ గుట్టల బజార్ రాధాకృష్ణమూర్తి హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేశారు. నగరంలోని టౌన్–1 సబ్ డివిజన్‌లోని కొన్ని 2 సెక్షన్లు, టౌన్–2 సబ్ డివిజన్‌లోని 2 సెక్షన్లు, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, మంచుకొండ, బల్లేపల్లి, పెద్ద గోపతి పరిధిలోని చింతకాని, కొణిజర్ల, పెద్ద గోపతి, నాగులవంచ సెక్షన్ల పరిధిలో ఉన్న వినియోగదారులు విద్యుత్ రెవెన్యూ పనుల కోసం ఆ ప్రాంతానికి భిన్నంగా నగరంలోని త్రీటౌన్‌లో ఏర్పాటు చేసిన రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.

ఆలయ కమిటీల ఎంపికపై కుదరని ఏకాభిప్రాయం

నేలకొండపల్లి: మండలకేంద్రంలోని దేవాలయం పాలకమండలి ఏర్పాటుకు సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. నేలకొండపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ ఉత్తరేశ్వరస్వామి, శ్రీ భీమేశ్వరస్వామి, శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానాలకు నూతన పాలక వర్గంను ఎంపిక చేసేందుకు కమిటీ కసరత్తు ప్రారంభించింది. గతంలో 20 మంది జాబితాను సిద్ధం చేశారు. వారిలో ఎవరిని తొలగించాలని, ఎవరిని ఎంపిక చేయాలనే అంశం పార్టీ నాయకులకు తలనొప్పిగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తన అనుచరులకు, లేదా తన సామాజిక వర్గంకు, తన వార్డుకు సంబంధించిన వారికి ఇవ్వాలని ఎవరికి వారే పట్టు పడుతున్నారు. దీంతో సమావేశంలో కొలిక్కి రావటం లేదు. కమిటీలో చర్చించినప్పటికీ ఫలితం కనిపించకపోవటంతో చేసేది లేక బుధవారానికి సమావేశంను వాయిదా వేసి అర్థాంతరంగా ముగించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ బొందయ్య, నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, వెంకన్న, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మైశా శంకర్, మాజీ ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురానికి చెందిన ఓ వివాహిత(20) సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ కలహాలతో ఆమె ఆత్మహత్యకు యత్నించినట్లు సమాచారం. దీంతో కుటుంబీకులు ప్రథమ చికిత్స అనంతరం ఆమెను ఖమ్మం తరలించారు.

నాణ్యమైన విద్యనందించండి



సమావేశంలో నాయకులు

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ బయాలజీకల్ సైన్స్ ఫోరం(టీబీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు పెసర ప్రభాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం నగరంలోని ఎన్నెస్పీకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతనంగా జీవశాస్త్రానికి పదోన్నతి పొందిన టీచర్లకు జీవ శాస్త్ర బోధనాభ్యసన ప్రక్రియలపై సూచనలు చేశామన్నారు. సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా రేపాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.డాన్‌బాస్కో, కోశాధికారిగా కె.రామారావు, గౌరవాధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీకి నామినీలుగా వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రంజిత్, జ్ఞానేశ్వరాచారి, సుజాత, మాధవి, సహాయ కార్యదర్శులుగా యాకుబ్, భానుచంద్రిక, వెంకన్న, ప్రవీణ్, మాధవరావు, జోజి, రాజేంద్రప్రసాద్, నర్సింహారావు, శేషయ్య తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వర్‌మియా, అప్పారావు, శ్యామ్‌కుమార్, మీరావలి పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలోనే ఆస్పత్రి కొనసాగించాలి



ఆందోళన చేస్తున్న అఖిలపక్షం నాయకులు

తిరుమలాయపాలెం: గతంలో మంజూరైన వంద పడకల ఆస్పత్రిని తిరుమలాయపాలెంలోనే కొనసాగించి డాక్టర్ పోస్టులు, వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం తిరుమలాయపాలెం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆస్పత్రి ఎదుట ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల నుంచి వంద పడకలుగా మారుస్తూ జీఓ ఇచ్చినట్లు గుర్తుచేశారు. జిల్లా కేంద్రంగా మెడికల్ కళాశాల రావటంతో దానికి అనుబంధంగా ఆస్పత్రి ఏర్పాటు చేస్తూ డాక్టర్స్, ఇతర సిబ్బందిని నియమించిందని, ఆస్పత్రిని అభివృద్ధి చేయకుండా నిధులు ఫర్నిచర్ కూసుమంచి తరలిస్తున్నారని ఆరోపించారు. వంద పడకల ఆస్పత్రిని కూసుమంచికి తరలించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పది రోజులుగా ఆందోళనలు చేస్తున్నప్పటికి మంత్రి పొంగులేటి స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి స్పందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను, చావా వేణు, సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్, చింతిరాల నాగభూషణం, బీఎంపీ జిల్లా అధ్యక్షుడు మట్టి దుర్గాప్రసాద్, గొర్రెపాటి రమేష్, బాలాజీ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



వాణికి అభినందిస్తున్న డీఈఓ సోమశేఖర శర్మ

ఖమ్మం సహకారనగర్: కొణిజర్ల హరిజనవాడ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్‌గా విధులు నిర్వహిస్తున్న తాళ్లూరి వాణి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓ సోమశేఖర శర్మ మాట్లాడుతూ... ఉపాధ్యాయురాలు వాణి విద్యారంగానికి విశేష సేవలు అందించారన్నారు. అనంతరం వాణి, లక్ష్మీప్రసాద్, పద్మశ్రీ అవార్డు గ్రహిత వనజీవి రామయ్య దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, నాయకులు ఝాన్సీ, కృష్ణమోహన్, వై.పద్మ, నెహ్రూ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్ఫినిక్స్‌కు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ కృష్ణ

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి అన్నారు. సోమవారం ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫినిక్స్‌కు కళాశాల విద్యార్థినులు మనీషా యాదవ్, రమ్య శ్రీ ఎంపిక కావటంతో సోమవారం కళాశాలలో వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఉద్యోగం కేవలం భద్రతను మాత్రమే కాకుండా బాధ్యతని కలిగిస్తుందన్నారు. ఇన్ఫినెక్స్ సంస్థలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగానికి గాను వీరికి వార్షిక ఆదాయంగా రూ.4.5 లక్షలు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, ఎన్.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రేపు దివ్యాంగులకు బస్‌పాస్‌ల క్యాంపు

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మంరూరల్: ఖమ్మంరూరల్ మండలంలోని దివ్యాంగుల కోసం ఈ నెల 31న ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి 50 శాతం రాయితీతో కూడిన ఆర్టీసీ బస్సు పాసులను పంపిణీ చేయనున్నట్లు ఖమ్మం డిపో మేనేజర్ దినేష్‌కుమార్, ఐకేపీ ఏపీఓం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్ మండల కేంద్రంలోని జలగంనగర్‌లోని ఐకేపీ కార్యాలయంలో ఈ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 10 గంటల నుంచి ఆర్టీసీ సిబ్బంది అందుబాటులో ఉంటారని, బస్‌పాస్‌లు పొందడానికి సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, జిరాక్స్‌తో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రూ.50 తీసుకురావాలని పేర్కొన్నారు. ఖమ్మంరూరల్ మండలంలోని దివ్యాంగులు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కామేపల్లి: వ్యవసాయ విద్యుత్ మోటర్లకు రైతులు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని విద్యుత్ శాఖ ఏడీఈ వైవీ ఆనంద్‌కుమార్ కోరారు. సోమవారం ఏఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీఎస్ బంజరలో విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించి రైతులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ చోరీకి పాల్పడొద్దని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏమైనా సమస్యలు వస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి



సభలో మాట్లాడుతున్న రామయ్య

నేలకొండపల్లి: అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ పగిడికత్తుల సాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ.. సంక్షేమ బోర్డుల ద్వారా కార్మికులకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కార్మికులను మాత్రం పట్టించుకోవటం లేదని, 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లకు మార్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారన్నారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాకోబ్, ప్రధాన కార్యదర్శిగా పిచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా దాసరి వంశీ, కోశాధికారిగా ఎన్.శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చట్టు శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, పగిడికత్తుల రామదాసు, పుల్లయ్య, వెంకన్న, లెనిన్, రాజపుత్ర జన్దారన్ సింగ్, లక్కం మంగయ్య, చిర్రా భిక్షం, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సోమవారం తహసీల్‌లో ప్రజావాణి

రఘునాథపాలెం: ప్రజా సమస్యలపై దరఖాస్తులు స్వీకరించే ప్రజావాణి కార్యక్రమం ఇక నుంచి ప్రతీ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రఘునాథపాలెం తహసీల్దార్ విల్సన్‌బెన్నీ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనే ఫిర్యాదును తక్షణమే పరిష్కరించే అవకాశం కలుగుతుందని, పరిష్కారం చేయుటకు సమయం పట్టే వాటిపై ఫిర్యాదుదారులకు తక్షణమే సమాచారం ఇవ్వబడుతుందన్నారు. స్వీకరించిన ఫిర్యాదులను సాయంత్రం 6:00 గంటలలోపు ఆన్‌లైన్ చేయబడుతుందని, ఫిర్యాదును పరిష్కరించడానికి గరిష్ఠంగా వారం రోజులు సమయం ఉంటుందన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాచమంటి ముత్తయ్య కుటుంబానికి సోమవారం గ్రామ కాంగ్రెస్ హెల్పింగ్ హ్యాండ్స్ బృందం రూ5,616 ఆర్థిక సాయం అందజేశారు. సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటంపై పూల మాల వేసి నివాళులర్పించారు. బృందం సభ్యులు ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కల్కి
వినోద	డెడ్‌పూల్ అండ్ ఉల్వరైన్
సాయిరాం	డెడ్‌పూల్ అండ్ ఉల్వరైన్
ఆదిత్య	డెడ్‌పూల్ అండ్ ఉల్వరైన్
శ్రీనివాస	రాయన్
సినీ గెలాక్సీ	పురుషోత్తముడు

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	44	బచ్చలికూర	4
వంకాయ	40		20
బెండకాయ	28	పాలకూర	3
పచ్చిమిర్చి	74		20
కాకర	66	చుక్కకూర	3
బోడ కాకర	240		20
బీర	46	తోటకూర	3
దొండ	46		20
పొట్లకాయ	44	గోంగూర	5
చిక్కుడు	86		20
గోరుచిక్కుడు	46	మెంతికూర	2
క్యాబేజీ	30		20
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		30
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	46		25
క్యాప్సికం	66		

-ఖమ్మం వ్యవసాయం

నీళ్లు నిలిచి.. పాకుడు పట్టి..!



నెహ్రూనగర్‌లో ఆస్పత్రుల మధ్య ఓ భవనంపై నిలిచిన వర్షపు నీరు

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో ఆస్పత్రులకు వెళ్లే వారికి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్ల నిల్వ ఉండకూడదని, దోమలు పుట్టకుండా చూసుకోవాలని వైద్యులు సలహాలు ఇస్తుంటారు. కానీ ఆ వైద్యులు మాత్రం తమ ఆస్పత్రుల్లో ఈ నియమాలను పాటించకపోవడం గమనార్హం. నగరంలోని నెహ్రూనగర్‌లో అన్నీ ఆస్పత్రుల మధ్య ఉన్న ఓ హాస్పిటల్ భవనంపై వారాల తరబడి వర్షపు నీరు నిలవడంతో పాకురు పట్టింది. ఈ నీటిలో దోమలు వృద్ధి చెందడంతో పాటు దుర్వాసనా వస్తోంది. అయినా నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పక్కన ఆస్పత్రులకు వచ్చిన రోగులు, వారి బంధువులు ఈ నీటిని చూసి ఇదేనా వైద్యులు చెప్పే పరిశుభ్రత అని విమర్శిస్తున్నారు.

- ఖమ్మంమయూరిసెంటర్

సస్పెన్షన్ ఎత్తివేయాలి



మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: కల్లూరు మండలం పేరువంచ హైస్కూల్ ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు శిరీష విద్యార్థుల హెయిర్ కటింగ్ విషయంలో అనుచితంగా ప్రవర్తించారంటూ విచారణ లేకుండా సస్పెండ్ చేయటం సరికాదని, తక్షణమే సస్పెన్షన్ ఎత్తేసి ఆమెను విధుల్లోకి తీసుకోవాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, పర్వతి సత్యనారాయణ పేర్కొన్నారు. ఖమ్మంలో సోమవారం ఆమెను కలిసిన నాయకులు మాట్లాడారు. విద్యార్థులను సక్రమ పద్ధతిలో ఉంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తారన్నారు. వీరిని మానసికంగా వేదనకు గురిచేసే ఘటనలు పునరావృతం కాకుండా డైరెక్టర్, కమిషనర్‌కు పాఠశాలల్లో డ్రెస్ కోడ్, హెయిర్ స్టైల్ అమలుచేసేలా మార్గదర్శకాల విడుదలకు కృషి చేస్తామని తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మినేని అనిల్‌కుమార్, ముత్తినేని సురేష్‌తో పాటు శ్రీనివాసులు, పురుషోత్తమరావు, జావేద్‌సింగ్, చావా శ్రీదేవి పాల్గొన్నారు.

డీఈఓకు వినతి..

కల్లూరు మండలం పేరువంచ హైస్కూల్ ఇంగ్లిష్ టీచర్ డి.శిరీషపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలని ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) జిల్లా అధ్యక్షులు జక్కంపుడి జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రామనాథం కోరారు. ఈ మేరకు డీఈఓ సోమశేఖర శర్మకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచేందుకు ఉపాధ్యాయురాలు ప్రయత్నించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముజీబ్ పాల్గొన్నారు.